**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.25.05.2018.**

## కార్ల అద్దాలు పగలకొట్టి సెల్‌ఫోన్, విలువైన వస్తువులను దొంగిలించడం మరియు పలుతరహా నేరాలకు పాల్పడే పాత నేరస్తుడు అరెస్ట్

***అతని వద్దనుండి 4 నేరాలలో సుమారు రూ.45 వేల విలువైన చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.25.05.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ అశోక్ నగర్, సిరీస్ కంపినీ వెనుక అనుమానాస్పదంగా తచ్చాడుతున్న పాతనేస్తుడిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో రాత్రి సమయాల్లో రోడ్లపై తిరుగుతూ రోడ్డు మార్జన్‌లో పార్క్‌చేసిన కార్ల అద్దాలు పగులగొట్టి మరియు ఇతర ప్రాంతాలలో విలువైన వస్తువులు 1) సెల్‌ఫోన్-1, 2) పెన్‌డ్రైవ్‌లు-2, 3) డీజిల్ ఇంజన్-1, 4) జెనరేటర్ బ్యాటరీ-1 మరియు 5) ఏ.సి అవుట్‌పుట్ మిషన్-1 దొంగిలించినట్లు వెల్లడి అయినది.

విచారణలో....విజయవాడ యనమలకుదురుకు చెందిన అబ్దుల్ హబీబ్ (20) గ్యాస్ వెల్డింగ్ పనిచేస్తాడు. పాత నేరస్తుడు గతంలో గేదెలు దొంగతనం కేసులో అరెస్ట్ కాబడి జైలుకు వెళ్ళి బెయిల్‌పై బయటకు వచ్చి తన చెడు వ్యసనాలకు తను సంపాదించిన సంపాదన సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని, ఈ క్రమంలో తన పాత ప్రవృత్తిని మానక మరలా దొంగతనాలు చేయడం ప్రారంభించినాడు. ఈ క్రమంలో తన ఇంటి దగ్గర వుండే జువనైల్ నిందితునితోకలసి విజయవాడ పరిసర ప్రాంతాలలో సంచరిస్తూ రోడ్డు ప్రక్కన పార్కింగ్ చేసిన కార్ల అద్దాలను పగలకొట్టి ఆ కార్లలో ఉన్నటువంటి విలువైన వస్తువులను దొంగలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో 2018వ సవత్సరం ఫిబ్రవరి నెలలో పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రాత్రి సమయంలో ఇద్దరూ కలసి తీరుగుతూ అశోక్ నగర్‌లో ఒక ఇంటి ముందు రెండు కార్లను పార్క్ చేసి ఉండటం గమనించి ఇద్దరం కలసి వాటి దగ్గరకు వెళ్ళి ఎవరికీ అనుమానం రాకుండా ముందుగా ఒక కారు వెనుక అద్దం పగల కొట్టి చూడగా దానిలో ఫైల్స్ ఉండటం గమనించి వెంటనే ఆ ప్రక్కనే ఉన్నటువంటి మరోకారు స్టీరింగ్ వైపు అద్దం పగల గొట్టి ఆ కారులో ఉన్నటువంటి టేప్‌రికార్డర్-1, పెన్‌డ్రైవ్‌లు-3 మరియు రూ.10,000 నగదును దొంగిలించి మరలా కొంత దూరం వెళ్ళిన తరువాత ఒక కారు పార్క్ చేసి ఉండటం గమనించి ఆ కారు వెనుక వైపు అద్దం పగులగొట్టి దానిలోని సెల్‌ఫోన్-1, పెన్ డ్రైవ్-1 మరియు చిల్లర డబ్బులను దొంగిలించడం జరిగింది.

పై నేరాలతో పాటు అబ్దుల్ హబీబ్ (20) పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గంగూరు పొలాలలో ఉన్నటువంటి డీజిల్ ఇంజన్ ఒకటి, పెనమలూరు పరిధి గంగూరు గూడౌన్ వద్ద ఉన్నటువంటి జెనరేటర్ బ్యాటరీని మరియు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి కాలా నగర్‌లోని ఒక ఇంటి వద్ద గోడకు అమర్చిన ఏ.సి అవుట్‌పుట్ మిషన్‌ను దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.25.05.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ అశోక్ నగర్, సిరీస్ కంపినీ వెనుక అనుమానాస్పదంగా తచ్చాడుతున్న పాతనేస్థుడు అయిన అబ్దుల్ హబీబ్(20)ను అదుపులోకి తీసుకుని రూ.45 వేలు విలువ చేసే 1) సెల్‌ఫోన్-1, 2) పెన్‌డ్రైవ్‌లు-2, 3) డీజిల్ ఇంజన్-1, 4) జెనరేటర్ బ్యాటరీ-1 మరియు 5) ఏ.సి అవుట్‌పుట్ మిషన్-1 చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --